రైతులకు అండగా నిలిచిన కేసీఆర్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి
- రైతుబీమా చెక్కు అందజేత


రైతు బీమాచెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, డిసెంబర్ 30: రైతులకు ఎల్లప్పుడూ కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉన్నదని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన రైతు సత్యన్న అనారోగ్యంతో మృతి చెందగా మంజూరైన రూ. 5లక్షల రైతు బీమా చెక్కును శనివారం నామిని పద్మమ్మ కుమారుడు బాబుకు శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు బీమా పథకం రైతు కుటుంబాలకు ఎంతగానో చేయూత నిచ్చిందన్నారు. ఆయన రుణం ప్రజలు ఎన్నటికీ తీర్చుకోలేరన్నారు. కేసీఆర్ దూరదృష్టి, గొప్ప ఆలోచనతో ఒక్క గుంట భూమి ఉన్న రైతుకు కూడా రైతు బీమా వర్తింప చేశాడన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ నిరుపేద రైతులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సత్యారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, నాగరాజు, నల్లన్న, కృపానందం,దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఏపీలోని కాణిపాక సిద్ధి వినాయకుడిని శనివారం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్లజ్యోతి,కుమారుడు సాయిసాకేత్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు.

బాధితురాలికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పరామర్శ


బాధితురాలితో మాట్లాడుతున్న మాజీమ ంత్రిని రంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబర్ 30: జిల్లా కేంద్రంలోని 23వ వార్డులోని స్వప్నకు చెందిన లేడీస్ కార్నర్ షాపు శుక్రవారం రాత్రి షాట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శనివారం దగ్ధమైన షాపును పరిశీలించి యజమాని స్వప్నను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం చిరువ్యాపారులకు అండగా నిలవాలన్నారు. బాధితురాలిని పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ శ్రీధర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మిల్లింగ్ రైస్ లక్ష్యం పూర్తయ్యేలా చూడాలి

- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- సీఎంఆర్ రైస్‌పై కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో వీసీ


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాకలె క్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు

గద్వాల, డిసెంబర్ 30: వానకాలం-యాసంగి 2022-23 సంవత్సరానికి సంబధించి మిల్లర్లకు కేటాయించిన లక్ష్యం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కలెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్‌రైస్) వానకాలం-యాసంగిపై ప్రధాన కార్యదర్శి, కమిషనర్ డీఎస్ చౌహాన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వానకాలం-యాసంగికి సం బంధించి మిల్లర్లకు కేటాయించిన ధాన్యం మిల్లింగ్ చేసి ప్రతి రోజూ లక్ష్యం మేరకు అందించాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వానికి అందించే ధాన్యం విషయంలో ఎవరినీఉ పేక్షించేదిలే దన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధితశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో జాప్యం లేకుండా సీఎంఆర్ టార్గెట్ పూర్తి చేసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు ప్రతి రోజూ మిల్లులను పర్యవేక్షించి వారు బియ్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించే మిల్లులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వ బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలన్నారు. రోజు వారిగా ఏ మిల్లు నుంచి ఎంత ధాన్యం సేకరించారో ప్రతిరోజు నివేదిక అందజేయాలని డీఎస్‌వో రేవతిని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, సివిల్‌సప్లయ్ డీఎం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మిల్లింగ్ రైస్ వెంటనే అందించాలి

వనపర్తి, డిసెంబర్ 30: కేంద్ర ఆహార సంస్థ, రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు రైస్ మిల్లర్లు మిల్లింగ్ రైస్ వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సివిల్ సప్లై అధికారులతో వీసీలో సీఎంఆర్ ధాన్యం సేకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకొని ఎఫ్‌సీఐకి ఇవ్వకపోవడానికి గల కారాణాలను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 31 వరకు రాష్ట్రం నుంచి దాదాపు 28లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సి ఉందని, ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులు ఆగిపోయాయని తెలిపారు. మిల్లర్లు వారి సామర్థ్యం మేరకు యుద్ధప్రాతిపదికన ఎఫ్‌సీఐ, సివిల్‌సప్లైకి బియ్యం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. అలాగే కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లులకు ఇప్పటివరకు ఇచ్చిన వడ్లు, రావాల్సిన బియ్యం వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి కొండల్‌రావు పాల్గొన్నారు.

SDM COLLEGE OF LAW
(Affiliated by Palamuru university & Bar Council of India)
Plot No. 39-34 & 39-35, Peerlagutta,Wanaparthy, Wanaparthy District ,Telangana State -509103.
Register here for spot admissions : https://lawcetadm.tsche.ac.in/spot/info/index?cc=sdml
SPOT ADMISSIONS
Submit Spot Admission Registration Form in the college before **2 pm of 11-01-2024.** Allotment List will be displayed at **5 pm on 11-01-2023** and the reporting for admission at the college for spot admissions as per rules issued by Government, is before **2 pm of 12-01-2023.**
TSLAWCET -2023/ TSPGLAWCET -2023 qualified candidates are requested to attend with all the original certificates. Allotment of the following shall stand cancelled in case they do not report for the admission on or before **10-01-2023.**
SPOT ADMISSIONS FOR LLB -3 Years & BA LLB -5 Years are
For Admissions:
CONTACT NO : (L)08545- 232356, (M)9989378085

సమస్యల పరిష్కారానికే 'ప్రజాపాలన'

- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి
- ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

గోపాల్‌పేట: మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, హాజరైన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి/గోపాల్‌పేట/పెద్దమందడి/పెబ్బేరు, డిసెంబర్ 30: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ప్రజాపాలన తీసుకొచ్చిందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 11, 31వ వార్డు, గోపాల్‌పేట మండలంలోని బుద్దారం, రేవల్లి మండలంలోని గొల్లపల్లి, గౌరిదేవిపల్లి, పెద్దమందడి మండలంలోని వెల్టూరు, పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి, యాపర్లలో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు. అంతకుముందు సీఎం సందేశాన్ని వనపర్తి మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి చదివి వినిపించారు. అలాగే కేడీఆర్ నగర్‌లోని బస్తీ దవాఖానను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సుమిత్ర, రాధాకృష్ణ, నారాయణ, సత్యంసాగర్, కో ఆప్షన్ సభ్యురాలు కైరున్‌బేగం, పెబ్బేరు తాసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, పీఆర్ ఏఈ రమేశ్, అధికారులు పాల్గొన్నారు.

అలంపూర్ మున్సిపాలిటీలో..

అలంపూర్, డిసెంబర్ 30: పట్టణంలోని 5, 6వ వార్డుల్లో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, కమిషనర్ నర్సయ్య లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుష్మా, లక్ష్మీదేవమ్మ, మున్సిపల్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు వెంకట్రామయ్యశెట్టి, మోహన్‌రెడ్డి, రుక్కు పాల్గొన్నారు.

ఉండవెల్లిలో 753 దరఖాస్తులు

ఉండవెల్లి, డిసెంబర్ 30: మండలంలోని ఇటిక్యాలపాడు, కంచుపాడులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో తాసీల్దార్ వెంకట్రావ్, ఎంపీడీవో ఆంజనేయరెడ్డి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఇటిక్యాలపాడులో 309, కంచుపాడులో 444 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ దేవన్న, సర్పంచులు లోకేశ్వరరెడ్డి, శేషన్ గౌడ్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు 946 దరఖాస్తులు

మానవపాడు, డిసెంబర్30: మండలంలోని కలుకుంట్ల, అమరవాయిలో శనివారం ప్రజాపాలన కొనసాగింది. అమరవాయిలో 572, కలుకుంట్లలో 374 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఆత్మలింగారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల మండలంలో..

గద్వాలటౌన్, డిసెంబర్ 30: పట్టణంలోని వివిధ 5వ వార్డులో శనివారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా వార్డుల్లో కమ్యూనిటీహాల్స్, ఆలయాల వద్ద కౌంటర్లు ఏర్పాటు చేయడంతో ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో అధికారులు వెంటనే కౌంటర్లను మార్చి పార్కు, పబ్లిక్ స్థలాల్లో ఏర్పాటు చేశారు. కొన్ని వార్డుల్లో మున్సిపల్ కమిషనర్‌తో ఇతర కమ్యూనిటీకి చెందిన కొందరు వాగ్వాదానికి దిగడంతో ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లను మార్చారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కౌంటర్లు

జెడ్పీ చైర్ పర్సన్ సరితకు మున్సిపల్ పరిధిలో పెత్తనం చేసే అధికారం లేకున్నా వార్డుల్లో పర్యటిస్తూ దరఖాస్తు కేంద్రాలను పరిశీలించారు. తమ పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. దీంతో లబ్ధిదారులు దరఖాస్తులను అధికారిక కౌంటర్‌లో ఇవ్వాలో, కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఇవ్వాలో తెలియక ప్రజలు సందిగ్ధంలో పడ్డారు.

ధరూరు మండలంలో...

ధరూరు, డిసెంబర్ 30 : మండలంలోని ర్యాలంపాడులో శనివారం నిర్వహించిన అభయహస్తం దరఖాస్తులను వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి పాల్గొని స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ జబ్బార్, సర్పంచ్ కర్రెమ్మ, స్పెషల్ ఆఫీసర్ రమేశ్‌బాబు, కార్యదర్శి వసంత్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, డిసెంబర్ 30: మండలంలోని పెద్దొడిలో 383, గార్లపాడులో 223, శేషంపల్లిలో 82, నీలిపల్లిలో 412 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, సర్పంచులు ప్రతాప్, జయమ్మ, ప్రకాశ్, ఏపీఎం సాంబశివుడు, ఏపీవో పాల్గొన్నారు.

వనపర్తి మండలంలో..

వనపర్తి రూరల్, డిసెంబర్ 30 : మండలంలోని రాజపేట, పడమటి తండా, పెద్దతండాల్లో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల్లో ఎంపీపీ కిచ్చారెడ్డి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లాఘణపురం/గట్టు, డిసెంబర్ 30: మండలంలోని మల్కిమియాన్‌పల్లి, ఉప్పర్‌పల్లి, కర్నెతండా, అముదంబండ తండా, గట్టు మండలంలోని రాయపురం, చిన్నోపల్లి, పెంచికలపాడులో శనివారం ప్రజాపాలన గ్రామ సభలు కొనసాగినట్లు ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

అయిజ, డిసెంబర్ 30: పట్టణ, మండల బీఆర్ఎస్ శ్రేణులతో పార్టీ ముఖ్య నాయకులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని ఉత్తనూర్ రోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ రాముడు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనానికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు రాముడు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నాయకులు, కార్యకర్తల్లో నూతనుత్తేజం నింపేందుకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పురకార్మికుల సేవలు మరువలేనివి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, డిసెంబర్30: మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేవని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని బాంబే టైలర్ జనార్దన్ సొంత ఖర్చుతో మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అపరిశుభ్రంగా ఉంటున్న పట్టణాన్ని ప్రతినిత్యం శుభ్రం చేస్తున్న కార్మికుల సేవలు ప్రజలకు గుర్తుంటాయన్నారు. అంతకుముందు తపస్ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పడిపూజ మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పీజేబాబు, ప్రశాంత్, మేస్త్రీ శ్రీను, సురేందర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గొల్లబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జీఎమ్మార్

ప్రతిభనువెలికితీ యడానికేగు రుకులాలు

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నక్కలపల్లెలో పరిశీలిస్తున్నకలె క్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, డిసెంబర్ 30: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. శనివారం ఐడీవోసీలోని కలెక్టర్ చాంబర్‌లో మాట్లాడుతూ.. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు వివిధ గురుకులాల్లో 5వ తరగతిలో అడ్మిషన్ కోసం 2024-2025కు సంబంధించి జనవరి 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు గురుకులాలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా గోడపత్రికను కలెక్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో డీఈవో సిరాజుద్దీన్, కోఆర్డినేటర్ రఘు, ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా చూడాలి

ఇటిక్యాల/ ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 30: ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని జోగుళాంబ గద్వాల కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. మండలంలోని నక్కలపల్లె, ఎర్రవల్లిచౌరస్తా మండలంలోని తిమ్మాపూర్, ధర్మవరంలో శనివారం నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఎమ్మెల్యే విజయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందదర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దరఖాస్తుల స్వీకరణపై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని తాసీల్దార్ వెంకటేశ్వర్లుకు సూచించారు. ప్రజల్లో చైతన్యం కలిగించి జనవరి 6వ తేదీ వరకు అన్ని దరఖాస్తులు స్వీకరించేలా చూడాలన్నారు. అలాగే కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు ధర్మవరం రేషన్‌డీలర్ రేషన్ దుకాణానికి వచ్చిన మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని అతడిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హన్మంత్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ రంగారెడ్డి, ఆర్డీవో చంద్రకళ, ఎంపీడీవో రాఘవ, తాసీల్దార్ నందిని గ్రామస్తులు పాల్గొన్నారు.

గణనీయంగా తగ్గిన రోడ్డు ప్రమాదాలు

- వనపర్తి ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి

వనపర్తి టౌన్, డిసెంబర్ 30: జిల్లాలో ఈ ఏడాది ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని వనపర్తి ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్షిక నేరనివేదిక వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా పోలీస్ యంత్రాంగం కృషితో విజయవంతంగా ప్రమాదాల సంఖ్యను తగ్గించగలిగామన్నారు. జిల్లాలో మహిళలపై నేరాల సంఖ్య తగ్గేందుకు షీటీం బృందాలు చేసిక కృషి ఎంతగానో దోహదపడిందన్నారు. డయల్ 100 సేవలను మరింత మెరుగుపర్చుకొని జిల్లా వ్యాప్తంగా మూడు నిమిషాల్లోగా పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకునేలా సిబ్బందికి నిరంతరం అవగాహన కల్పించామన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీ చేస్తూ జిల్లాలో ఎటువంటి గంజాయిలాంటి మత్తు పదార్థాలు లభించకుండా కృషిచేస్తున్నామన్నారు. ఈ ఏడాది షీటీం ద్వారా కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులు, ప్రజలు, మహిళా రక్షణ కోసం పోలీస్‌శాఖ తీసుకుంటున్న చర్యలు, సైబర్‌నేరాలు, బాల్యవివాహాలు, హ్యూమన్ ట్రాఫికింగ్‌లాంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్/స్మైల్ ద్వారా జిల్లావ్యాప్తంగా చైల్డ్ వెల్ఫేర్ అధికారుల సహకారంతో 222 మంది బాల బాలికలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ ఏడాది నూతనంగా ఆవిర్భవించిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రజలు పోగొట్టుకున్న 1,412 మొబైల్ ఫోన్లకుగానూ 251 ఫోన్లను బాధితులకు అందజేసినట్లు తెలిపారు. అలాగే సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ద్వారా ప్రజలు చేసిన 187 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. అలాగే జిల్లాలో ఈ ఏడాది నమోదైన కేసులు, వాటిలో పడ్డ శిక్షలు, ప్రమాదాల సంఖ్యను వివరించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్థ పనితీరుతో ఈ ఏడాది ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, సీఐలు మహేశ్వర్, రవిపాల్, రత్నం, డీసీఆర్బీ ఎస్సై, జిల్లాలోని ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలోద రఖాస్తుల సంఖ్య పెంచాలి

- వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

అమరచింత, డిసెంబర్ 30: ప్రజాపాలన దరఖాస్తుల సంఖ్య పేంచేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ స్థానిక అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని ఈర్లదిన్నె, క్రిష్ణంపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ కుమార్ తో కలసి కృష్ణంపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కౌంటరును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే విధానంపై స్థానిక అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజాపాలన మండల ప్రత్యేకాధికారి స్వరణ్‌సింగ్, తాసీల్దార్ షేక్‌చంద్‌పాష, ఎంపీడీవో , సర్పంచ్ చెన్నమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు, డిసెంబర్ 30: ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం మండలంలోని బాలకిష్టాపూర్, మున్సిపాలిటీలోని 5,10వ వార్డుల్లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కౌంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం, సోమవారం సెలవు కారణంగా తిరిగి 2 తేదీ నుంచి 6 తేదీ వరకు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. అనంతరం ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి, తాసీల్దార్ రాజు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కమిషనర్ నాగరాజు ఉన్నారు.

అధికారులకుసూ చనలుచేస్తు న్నఅద నపుకలె క్టర్ సంచిత్ గంగ్వార్

నేరాల నియంత్రణకు కృషి

- జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, డిసెంబర్ 30 : నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తున్నదని జోగుళాంబ గద్వాల ఎస్పీ రితి రాజ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో 2023 సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రైం రిపోర్ట్‌ను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేర నియంత్రణకు పోలీస్ అధికారులు తమ వంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. 2023లో గేమింగ్ యాక్ట్ , జూదం యాక్ట్‌లో 18 కేసుల్లో 134 మందిపై కేసు నమోదు చేసి రూ.4,22,205 స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే .నకిలీ విత్తనాలలో ఒక్క కేసు నమోదు చేసి 80 కిలోల విత్తనాలు స్వాధీనం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై 24 కేసుల్లో 35 మందిపై కేసు నమోదు చేసి 774.7 క్వింటాల బియ్యం స్వాధీనం, ఇసుక సంబంధిత వాటిపై 90 కేసులు కాగా 154 మందిపై కేసులు నమోదు చేసి 218 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా మొత్తం 5,288 కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. రోడ్డు ప్రమాదాల్లో 179 కేసులు నమోదయ్యాయని, 100 మంది మృతి చెందగా 148 మందికి గాయాలయ్యాయన్నారు. ఎక్సైజ్ కేసులకు సంబంధించి 363 మందిపై 292 కేసులు నమోదు చేశామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 2,620 కేసులు నమోదు కాగా రూ. 19,48,243 జరిమానా విధించామన్నారు. ఆయా కేసులలో 66 మందికి జైలు శిక్ష, మిగతా కొన్ని కేసుల్లో తీర్పు రావాల్సి ఉందన్నారు. మోటర్ వెహికల్ యాక్ట్ కింద 96,362 కేసులు నమోదు చేయగా అందులో 43,617 కేసుల్లో రూ.3,75,88,580 జరిమానా చెల్లించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ రవి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానేయల్ ఉన్నారు.

లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.కుషా

గద్వాల అర్బన్, డిసెంబర్ 30 : రెండు వర్గాలు రాజీ పడేందుకు సరైన వేదిక జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం అన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.కుషా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు అవరణలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 5,998 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి,అదనపు సీనియర్ సివిల్ జడ్జి ప్రభాకర్, అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఉదయ్ నాయక్, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వనపర్తిలో 2,166 కేసుల పరిష్కారం

వనపర్తి టౌన్, డిసెంబర్ 30: జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టులో శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత ఆధ్